

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 19 జులై 2025 | పేజీలు 8


- 2034 వరకు పాలమూరు బిడ్డే పాలకుడు
- మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డిలు కేసిఆర్‌కు సద్దులు మోసే దొంగలు
- రాయలసీమ లిఫ్ట్ ఆపకపోతే పోరాటమే
- జటప్రోలు బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి

## కుళ్ళు కుతంత్రాలతో కెసిఆర్‌కు దుఃఖ భారం





**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రతిపక్షనేతగా తెలంగాణ ప్రాంతంలో ప్రారంభించిన ప్రాజెక్టులను అడ్డుకో వద్దని గతంలో ముఖ్యమంత్రిగా దత్తత తీసుకున్న పాలమూరు పచ్చబడేందుకు సహకరించాలని రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కువిజ్ఞప్తి చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం జటప్రోలు గ్రామంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దాదాపు గంటసేపు ప్రసంగించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ కేసీఆర్‌ను దుయ్యబడుతూ తన ప్రసంగాన్ని కొనసాగించారు. మాజీముఖ్య మంత్రి కెసిఆర్‌ను ఉద్దేశించి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ నీవు శాపగ్రస్తుడివి నీకు విముక్తి లేదు నీ దుఃఖం పెరిగి పెద్దదై కృషించిపోతావు నీ గుండెలతో పాటునీ కొడుకు గుండెల పై కూడా ఇది రాసుకో 2034 వరకు పాలమూరు బిడ్డ సీఎంగా ఉంటాడు పాలమూరు గడ్డపై నుండే పాలను నడిపిస్తాడు అంటూ సవాలు విసిరారు. కొల్లాపూర్ నియోజక వర్గం జటప్రోలు గ్రామంలో 200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ శిలాఫలకం వేశారు జరిగిన సభకు రాష్ట్ర టూరిజం ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు అధ్యక్షత వహించగా నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జి మంత్రి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సిం హ ఎంపీ మల్లు రవి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డితో పాటు ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఇప్పటికే 60000 ఉద్యోగాలు ఇచ్చామని రెండున్నర సంవత్సరాలు పూర్తయ్యేలోగా మరో 40 వేల ఉద్యోగాలు ఇచ్చి లక్ష ఉద్యోగాల లక్ష్యాన్ని పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వివిధ దేశాల్లో తిరిగి ప్రైవేటు కంపెనీల ను తీసుకువచ్చి ప్రైవేటుగా లక్ష ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. పాలమూరు జిల్లా అంటేనే కెసిఆర్ కుటుంబానికి చిన్న చూపని తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి అధికారంలో ఉన్న పదేళ్లలో ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఇక్కటి టిఆర్ఎస్ నేతలు అడిగిందెంత ఇచ్చింది అంతా తెచ్చింది ఎంత అంటూ సీఎం ప్రశ్నించారు జిల్లాకు చెందిన బి ఆర్ ఎస్ మాజీ మంత్రులు దొంగలకు సద్దులు మోసినట్లు కేసిఆర్ కు సదులు మోస్తున్నారని ఈ ప్రాంత ప్రజలు అన్నం పెట్టి అధికారం ఇస్తే వారికి సున్నం పెట్టేలా మాజీ మంత్రులు వ్యవహరిస్తు న్నారని ముఖ్యమంత్రి దుయ్యబట్టారు. కాంగ్రెస్‌పార్టీ రెండు సంవత్సరాల ప్రజాపా లనలు చూస్తే దుఃఖం వస్తుందంటూ కేసీఆర్ వ్యాఖ్యానించడాన్ని ముఖ్య మంత్రి తీవ్రంగా తప్పుపట్టారు సబ్బండ్ వర్గాల బ్రతుకులు బాగుపడ్డా యని, మహిళలు అనూహ్యంగా ఆర్థికంగా ఎదుగుతున్నారని, వలస కూలీలుగా ఉన్న పాలమూరు దళిత గిరిజన బిడ్డలు చదువుకొని ప్రయోజకులు అవుతుంటే చూసి ఓర్వలేక దుఃఖం వస్తుందా అంటూ ప్రశ్నించారు కేసీఆర్ కడుపునిండా విషపు ఆలోచనలు పెట్టుకొని









ఆసుపత్రుల పాలవుతున్నారని అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉదాసీనతతో తెలంగాణ లోని పాలమూరు రంగారెడ్డి డిండి కేఎల్ఐ భీమా కోయిల్ సాగర్ ప్రాజెక్టులకు అడ్డంకులు కల్పించకుండా చూడాలని అలా కాకపోతే పోరాటం చేసే పౌరుషం తెలంగాణ బిడ్డలకు ఉందని, ఆ పోరాటానికి తానే నాయకత్వం వహిస్తారని కూడా ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ విద్య వైద్యం పట్ల తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత వస్తుందని అన్నారు. మంత్రి జూపల్లి మాట్లాడు తూ కెసిఆర్ ప్రభుత్వం బాధ్యతారహిత్య పాలనతో రాష్ట్రాన్ని భ్రష్ట పట్టించిందని ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ

మిగతా 2లో

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుంది

- ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు రాజేష్ రెడ్డి, తూడి మేఘారెడ్డి, జిఎంఆర్
- కృష్ణ నీటికి పూజలు చేసి గుడిపల్లి గేట్లు ఎత్తి.. దిగువకు నీటిని విడుదల చేసిన ఎంపీ. ఎమ్మెల్యేలు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందని అన్నదాతల కోసం ఇందిరమ్మ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు. శుక్రవారం

మిగతా 2లో

## కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- మహిళా సంఘాల సభ్యులకు కోటి 67 లక్షలు వడ్డీ లేని రుణాలు పంపిణీ
- బ్యాంకు ద్వారా 7 కోట్ల 90 లక్షల రుణాలు పంపిణీ
- సాధారణ మరణాలు పొందిన మహిళా సంఘాల సభ్యులకు 13.87 లక్షల రూపాయల మాఫీ చేసిన ప్రభుత్వం



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** కోటిమంది మహిళలను కోటీశ్వరు లను చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇందిరా మహిళా శక్తి



సంబరాలు మహబూబ్‌నగర్ పట్టణంలోని శిల్పారామంలో శుక్రవారం వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలలో, విజయోత్స వాలలో తాను పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మహిళలను నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చారని, ఒక అన్నగా అండగా నిలిచి మీ అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమం త్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన మూడు రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారన్నారు. సిలిండర్ రాయితీ ఇవ్వడంతో పాటు మహిళా శక్తి క్యాంటీన్లు, పెంట్రోల్ బంక్‌లకు ఇప్పుడు ఆర్టీసీబస్‌లకు ఓనర్లను చేస్తున్నామన్నారు. మహిళలు ముందుకు వచ్చి బాధ్యత తీసుకుంటే విజయం సాధిస్తారు అనే నమ్మకం విశ్వాసం ఉందన్నారు. అందుకే

మిగతా 2లో

## వసతి భవనాల ప్రారంభోత్సవానికి పాలమూరు ఎంపికి ఆహ్వానం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిదిలోని క్యాతన్ పల్లి శ్రీ శ్రీ శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరబద్రేశ్వర స్వామి దేవాలయంలో తేదీ 21/7/25 సోమవారం రోజున నూతన వసతి భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా రావాలని భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు,మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మను ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించడం జరిగింది.అలాగే ఇటీవల ఆమె (ఎఫ్ సి ఐ)ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ అధ్యక్షులు నారాయణ, బీజేపీ మండల అధ్యక్షులు సంజీవ్ గౌడ్ , బజరంగ్ దళ్ మండల అధ్యక్షులు మోనేష్ , ఆలయ కమిటీ సభ్యులు పి బస్వంత రాజ్, బస్వారాజ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఎఫ్‌పీఓలో షేర్ అమౌంట్ చెల్లించి సదుపాయాలు పొందండి

### - ఎఫ్‌పీఓ మెంబర్ అవేర్నెస్ ప్రోగ్రాం జిల్లా సహకార అధికారి శంకరాచారి



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** రైతులకు పలు రకాల వ్యాపారాలు, సదుపాయాలు కల్పించడానికి ఒక రైతు రూ. 2000లు రైతు ఉత్పత్తిదారుల సంస్థలో షేర్ అమౌంట్ జమ చేస్తే దానికి సమానంగా కేంద్ర ప్రభుత్వం ఈక్విటీ షేర్‌ను జమ చేస్తుందని ఎఫ్ పీ ఓ మెంబర్ అవేర్నెస్ ప్రోగ్రాం జిల్లా సహకార అధికారి శంకరాచారి పేర్కొన్నారు. శుక్రవారం అడ్డాకుల మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో షేర్ అమౌంట్ స్వీకరించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో మొత్తం 7 (రైతు ఉత్పత్తి దారుల సంస్థ )ఏర్పాటు చేయడం జరిగిందని రూ.15 లక్షల రూపాయలు మించకుండా %టజూశీ%లో జమచేయడం జరుగుతుందని ఇటువంటి షేర్‌అమౌంట్‌తో రైతులు వివిధరకాల వ్యాపారాలు నిర్వహించుకో వచ్చని అన్నారు. అంతే కాకుండ ఇట్టి సేవలు నిర్వహించడానికి ప్రతి లో ఎస్టాబ్లిష్మెంట్ కాస్ట్ క్రింద ఏడాదికి రూ. 6 లక్షల రూపాయల చొప్పున 3 సంవత్సరాల వరకు మొత్తంగా రూ.18 లక్షలు మూడు సంవత్సరాలకు కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆడిట్ అధికారి టైటస్ పాల్, సహకార సంఘ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, నోడల్ అధికారి, సహకార సిబ్బంది పాల్గొన్నారు.

## నేతన్నలు భరోసా పథకంలో చేరుటకు 18 సం. వయసు నిండిన వారు ఈ పథకానికి అర్హులు

### - జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య

**గద్వాల ప్రతినిధి మేజర్:** జిల్లా నేతన్నలు భరోసా పథకంలో చేరుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో చేరుటకు జియో ట్యాగ్ నెంబరు కలిగిన చేనేత కార్మికులు నిత్యం పనిలో ఉంటూ నిర్దేశించిన మేర చేనేత వస్త్రాలు ఉత్పత్తి చేయగలిగి, పొదుపు (త్రిఫ్ట్ ఫండ్) పథకంలో నమోదైన వారు మరియు 18 సం. వయసు నిండిన వారు ఈ పథకానికి అర్హులనీ తెలిపారు. భరోసా పథకం క్రింద చేనేత కార్మికులకు వేతన ప్రోత్సాహకం సంవత్సరానికి గరిష్టంగా రూ.18,000/- మరియు సహాయ కార్మికుడికి రూ. 6000/- వేతన మద్దతును అందించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రామాణిక వీవ్స్ లేబుల్ ప్రత్యేకమైన లోగోతో ప్రతి తెలంగాణ లేబుల్ చేయబడిన ఉత్పత్తికి నేత గుర్తింపుతో రూపొందించబడినది కనీసం నాణ్యత ప్రమాణాలను నిర్ధారిస్తుంది. కావున జిల్లాలోని చేనేత కార్మికులు ఫామ్ ఏ, ఫామ్‌బి నింపి వీటితో పాటు వీవర్ మరియు కార్మికుని యొక్క రెండు ఫొటోలు, ఆధార్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ జత చేసి ఈనెల 25 లోగా చేనేత జోలి శాఖ కార్యాలయం, రూం నెం.ఎఫ్-28, 1వ ఫ్లోర్ నందు సమర్పించాలని ఆయన తెలిపారు. ఇతర వివరములకు 957373 0056, 9666922281 ఫోన్ నెంబర్లను సంప్రదించవలసినదిగా కోరారు.

## వరుణ దేవుడు కరుణించాలని శివాలయంలో జలాభిషేకం



**చిన్నచింతకుంట. మేజర్ న్యూస్:** వరుణ దేవుడు కరుణించాలని శుక్రవారం మండల కేంద్రంలోని శివాలయంలో శివునికి రైతులు జలాభిషేకము చేశారు రైతులు ఎద్దుల బండ్లతో కృష్ణా నదికి వెళ్లి పవిత్ర జలాలను భజన కీర్తనలతో శివాలయం తీసుకువచ్చి జలాలతో శివలింగంకు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సైబర్ నేరాలపై కార్మికులకు అవగాహన



**అమరచింత, మేజర్ న్యూస్:** సైబర్ సెక్యూరిటీ పై చేనేత కార్మికులకు ఫౌండేషన్ ఫర్ ఎమ్మెస్ ఎం ఇ, ఆసియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అమరచింత మండల కేంద్రంలోని చేనేత ఉత్పత్తుల కంపెనీలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాలకు అనేకమంది లోనై నష్టపోతున్నారని తెలిపారు. కొందరు అగంధకులు డిజిటల్ పేమెంట్స్, ఆన్లైన్ పేమెంట్, ఆన్లైన్ బెట్టింగ్, వాట్సాప్ లింకు, స్టోరేజ్, ఆంటీ వైరస్ ల ద్వారా మోసం చేస్తున్నారని అవగాహన కల్పించారు. ఈ సైబర్ నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కార్మికులకు సూచించారు. విద్యార్థులు, యువత ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్, వాట్సాప్ లింక్ లకు లోనై అనేకమంది కుటుంబాలకు దూరమైన సంఘటనలు ఎన్నో ఉన్నావని తెలిపారు. అమరచింత చేనేత ఉత్పత్తుల కంపెనీ సీఈవో ఎం. చంద్రశేఖర్, డైరెక్టర్స్ వెంకటస్వామి, అశోక్, భాగ్యమ్మ పాల్గొన్నారు.

## ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



**మద్దూర్ మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యాక్షురాలు, మహాబూబ్‌నగర్ పార్లిమెంట్ సభ్యురాలు డీకే అరుణను మద్దూరు మండల బీజేపి అధ్యక్షుడు శంకర్,పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రతాప్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సీపిరి వెంకటయ్య,బీజేపి మండల కోశాధికారి రాఘవేందర్ శుక్రవారం మహబూబ్ నగర్ లోని పద్మావతి కాలనీ గెస్ట్ హౌస్ లో మర్యాద పూర్వకంగ కలిశారు.ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్ సీఐ) రాష్ట్ర చైర్మెన్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆమెను కలిసి బొకేను అందజేసి హృదయపూర్వక హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు నూతనరేషన్ కార్డుల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ



**కృష్ణ మేజర్‌న్యూస్:** మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల ప్రొసీడింగ్ పత్రాలను నేడు శనివారం పంపిణీ చేయనున్నట్లు మండల తహశీల్దార్ శ్రీనివాస్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నూతన రేషన్ కార్డులు 202 ,ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులో అదనంగా వ్యక్తులను యాడ్ చేసుకున్న 1420 రేషన్ కార్డులు మంజూరు అయినట్లు తహశీల్దార్ పేర్కొన్నారు. నేడు మక్తల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్ర పశుసంవర్ధక డైయిరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సర్వీసులు, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా కృష్ణ మండలంలోని లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయనున్నట్లు తహశీల్దార్ తెలిపారు. కాబట్టి మండలంలోని ఆయా గ్రామాల లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలని తహశీల్దార్ కోరారు.

## మెగా రక్తదాన శిబిరం శక్తి ఫౌండేషన్

**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఊట్కూరు శక్తి ఫౌండేషన్ కార్యాలయం పంచ్ మజీద్ మెయిన్ బజార్ దగ్గర 5వ వార్షికోత్సవ సందర్భంగా ఉచిత రక్త పరీక్షలు: బ్లడ్ గ్రూప్ టెస్ట్, బ్లడ్ షుగర్ టెస్ట్, హిమోగ్లోబిన్ టెస్టులు చేస్తామన్నారు తేదీ:20/07/2025 ఆదివారం ఉదయం 09:00 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచు కోవాలని శక్తి ఫౌండేషన్ అధ్యక్షులు చింతన్ పల్లి శివప్రసాద్ రెడ్డి, అబ్దుల్ మునీర్ పర్దే క్యాంపు నిర్వాహకులు తెలియజేశారు.

## మద్యం తాగిన వ్యక్తి అనారోగ్యంతో మృతి

**రేవల్లి మేజర్ న్యూస్ :** చెన్నారం గ్రామంలో మద్యం తాగి వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందిన ఘటన జరిగింది. గ్రామస్తులు, హెడ్ కానిస్టేబుల్ వివరాలు ప్రకారం.. ఏదుల గ్రామానికి చెందిన దేవ (32) అనే వ్యక్తి, చెన్నారం గ్రామానికి చెందిన ఏసు ఎల్లమ్మ దంపతుల చిన్న కూతురితో ప్రేమ వివాహం జరిగింది. మృతుడికి ముగ్గురు కూతుర్లు, కొడుకున్నారు. కుటుంబ సభ్యులతో అత్తగారి ఊర్లోని చెన్నారం గ్రామంలో జీవనం సాగిస్తున్నారు. మృతుడు గురువారం రాత్రి మద్యం తాగి అర్ధరాత్రి రెండు గంటల సమయంలో పీట్స్ తో మృతి చెందాడు. ప్రస్తుతం భార్య వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 8రోజుల కింద బాబుకి జన్మనిచ్చింది. ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యే సమయంలో భర్త చనిపోవడం కుటుంబంలో విషాదచారంగా మారింది. దేవా మృతి పై పలు అనుమానాలతో తండ్రి వీరపాగ రాములు ఫిర్యాదు మేరకు, మృతదేహాని పోస్టుమార్టం కోసం వనపర్తికి తరలించి, కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుంది

(మొదటిపేజీ తరువాయి)

కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఉన్న గుడిపల్లి దగ్గర రిజర్వాయర్ గేట్లను ఎత్తి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేలు రాజేష్ రెడ్డి. దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మన్నేజీవన్ రెడ్డిలతో కలిసి సాగునీటిని దిగువకు విడుదల చేశారు. ముందుగా కృష్ణ జలాలకు ప్రత్యేక పూజలు చేశారు అనంతరం గేట్లను ఎత్తి ఎడమ కాలువకు నీటిని విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతల శ్రేయస్సు కై కృషి చేస్తుందన్నారు కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థను గాడిలో పెట్టేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల బాధ్యతను మహిళా సంఘాల సభ్యులకు గత సంవత్సరం అప్పగిస్తే అద్భుతమైన ఫలితాలు వచ్చాయని, ఈ విద్యాసంవత్సరం లక్షా తొంభై వేలమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పొందారని, ఇది మహిళల విజయమన్నారు. మీ విజయగాధలు చూసిన తర్వాత మహబూబ్‌నగర్ మహిళా నగర్ అయింద న్నారు. 30 వేల మహిళా సంఘాలు ఉన్నాయని, మయూరి కోఆపరేటివ్ సొసైటి ఏర్పాటు కోసం వెంటనే నివేదికలు రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చేసిన కృషితో మహబూబ్‌నగర్ లోని పాలమూరు యూనివర్సిటీలో లామరియు ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు అయింద న్నారు. అందుకే మహబూబ్‌నగర్ పట్టణంలో ఎడ్యుకేషన్ బాగుందని ఉమ్మ డి మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి విద్యార్థులు చదువుకోవడానికి మహబూబ్‌నగర్‌కు వస్తున్నారని ఆయన చెప్పారు. బిసి విద్యార్థుల కోసం హాస్టల్ ఏర్పాటు కోసం మహిళా సంఘాల సభ్యులకు ఎకరం భూమి కేటాయించాలని జిల్లా కలెక్టర్‌ని కోరారు. ప్రతివ్యాపారంలో మహిళల భాగస్వామ్యం ఉండాలని, తెలంగాణ రాష్ట్రానికి మహబూబ్ నగర్ మహిళా సంఘాల సభ్యుల ఆదర్శం కావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు కోటి 67 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు అందజేశారు. బ్యాంకులో ద్వారా 7 కోట్ల 90 లక్షల రూపాయల విలువైన రుణాలను అందజేశారు. ప్రమాదవశాత్తు మరణించిన ఇద్దరు మహిళ సంఘ సభ్యుల కుటుంబ సభ్యులకు 10 లక్షల చొప్పున ఇరు కుటుంబ సభ్యులకు అందజేశారు. వివిధ మహిళా సమాఖ్య సంఘాలకు చెందిన విజయవంతమైన మహిళలు లహరి, అనిత, వరలక్ష్మి, హేమలత, ఇర్ఫానా బేగం లను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్‌ను జిల్లా కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిఆర్డీఎ పిడి నర్సింహులు, డిఆర్డీఓ అదనపు పిడి శారద, సెర్ఫ్ డైరెక్టర్ కాశీ విశ్వేశ్వరయ్య, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ మహిళా సమాఖ్య సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌కుదుఃఖభారం

(మొదటిపేజీ తరువాయి)



అభివృద్ధి దిశగా తీసుకుపోతున్నారని అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన శ్రీశైలం ( ఎా జా క ్ ట నిర్వాసితులకు జీవో 98 అమలు చేసి న్యాయం చేయాలని, వాల్మీకి బోయలను ఎస్సీజాబితాలో, మాదాసి కురువలను ఎస్టీ జాబితాలో చేయాలని కొల్లాపూర్ కు ప్రత్యేకంగా మూడు వేల ఇందిరమ్మ ఇల్లు అదనంగా మంజూరు చేయాలని మొత్తంగా 500 కోట్ల రూపాయలు నిధులు నియోజకవర్గఅభివృద్ధికి కేటాయించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఇంట్లో వెల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం లో 409 మందికి రుణమాఫీ జరగలేదని సమస్య తీర్చాలని అన్నారు కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని 16 వందల ఎకరాల భూమిలో ప్రపంచ పర్యాటక కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు.మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలను వంచించి అధికారం ఎలా పొందాలో గత పాలకులు ఆలోచిస్తే సామాన్య ప్రజలకు ఏ విధంగా మేలు చేయగలం అన్న ఆలోచనతో ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ఉందని అన్నారు. ఎంపీ మొలురవి మాట్లాడుతూ కారు మోక్ష విధానాలవల్ల ప్రపంచం మారిపోయిందని అదేవిధంగా రేవంత్ రెడ్డి నిర్ణయాలవల్ల తెలంగాణలో అభివృద్ధి దిశగా పెను మార్పులు సంభవిస్తున్నాయని అన్నారు.

## పాఠశాలను సందర్శించిన డిఏఎంఓ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండలప రిధిలోని కాకర్ల పహాడ్ యూపీఎస్ పాఠశాలను డిఏఎంఓ(జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్) శ్రీనివాస్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను, ఉపాధ్యాయుల తరగతి బోధనను పరిశీలించి, ఉపాధ్యాయులకు సలహా సూచనలు చేశారు, త్వరలోనే ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు విజయ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్, రవీందర్, షకీల్, శిరీష, సిఆర్పి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు, రేషన్ కార్డుల పంపిణీ



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను, రేషన్ కార్డులను పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు నరసింహారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుంది అని నిరుపేదింటి ఆడబిడ్డలకు అండగా ఉండేందుకే కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకంతో వారికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుంది అని తెలిపారు. 10 సంవత్సరాల నుండి రేషన్ కార్డులు లేక ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు అందలేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుంది అని తెలిపారు. ఎమ్మార్వో మల్లికార్జున్ రావు, ఎంపీడీవో హరిచంద్ర రెడ్డి, డిప్యూటీ ఎమ్మార్వో మాధవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ యాసీన్, కళ్యాణ లక్ష్మి,రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో పలువురు చేరిక



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన పలువురు బీ జే పీ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం దేవరకద్రలో ఎంఎల్ఏ జి. మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో అడ్డాకుల బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు బుచ్చన్న యాదవ్, యువ నాయకుడు వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్ లు ఉన్నారు. కాగా బీఆర్ఎస్ నాయకులు టంకరి వెంకటేష్, గొల్ల మన్నెంకొండ, సునీల్, రత్నం, యాకోబు, వీరేష్, వెంకటేష్ యాదవ్, గొల్ల బాబు, రాములు యాదవ్ లు చేరారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులపై కాంగ్రెస్ లో చేరామని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### - లింగాల ప్రభుత్వ వైద్యధికారి డాక్టర్ ప్రశాంత్



**లింగాల,మేజర్ న్యూస్:** వర్షాకాలంలో సాధారణంగా వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని లింగాల ప్రైమరీహెల్త్ సెంటర్ డాక్టర్ ప్రశాంత్ అన్నారు. శుక్రవారం లింగాల మండల కేంద్రంలో బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో సీజనల్ వ్యాధుల నిర్మూలన– తీసుకోవలసిన జాగ్రత్త చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సీజనల్ వ్యాధులబారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వర్షాకాలంలో దోమలు వృద్ధి చెంది డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్లాస్టిక్ డబ్బాలు, కొబ్బరి చిప్పలు, మురుగు నీటి కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులు వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ ప్రతి రోజు స్నానం చేస్తూ, తరుచూ చేతులు శుభ్రం చేసుకోవడంతో సీజనల్ వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చని సూచించారు. కార్యక్రమంలో వైద్యాసిబ్బంది పాల్గొన్నారు.

# గణితంపై పట్టు సాధించి మంచి ఫలితాలు సాధించండి

### - కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా ఏర్పరచుకుని అందుకు అనుగుణంగా మంచి ఫలితాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం కలెక్టర్ పెబ్బేరు మండలంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ గారు, గణితంపై పట్టు సాధించేందుకు సులభమైన ఫార్ములాలు, స్మార్ట్ ట్రిక్స్ నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా ఏర్పరచుకుని మంచి ఫలితాలను సాధించాలని ప్రోత్సహించారు. అలాగే, విద్యాధికారులకు పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు అనుకూలమైన, ఆకర్షణీయమైన పాఠశాల వాతావరణం కల్పించాలన్నారు. పెబ్బేరులోని వెనకబడిన కులాల బాలుర వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ మౌలిక వసతులను, విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వసతి గృహంలో అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, తహసిల్దార్ మురళి, ఎంపీడీవో, ఏఎంఓ మహానంది, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం చేయూత పెన్షన్‌లన్ని పెంచాలి

### - ఈనెల 19న న చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సు:ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ టైగర్ జంగయ్య మాదిగ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ లు రూ 6000 కు అలాగే అన్ని రకాల పెన్షన్లు రూ. 4000 పెంచాలని ఎమార్పీఎస్ వనపర్తి అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, అజ్జాపాగ లక్ష్మణ్ మాదిగ ఎం ఎస్ పి వనపర్తి జిల్లా కన్వీనర్ డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో శ్రీలక్ష్మీ కృష్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్ విహెచ్‌పిఎస్ – ఎంఆర్‌పిఎస్ మరియు అనుబంధ సంఘాల జిల్లా సదస్సు మకాం శ్రీనివాసులు విహెచ్‌ఎ ఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టైగర్ జంగయ్య మాదిగ, మరియు గంధం గట్టయ్య మాదిగ, వి హెచ్ పి ఎస్ సమన్వయకర్త మాట్లాడుతూ " కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు హామీల మీద హామీలు ఇచ్చితీరా అధికారంలో రాగానే వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి పదవి బోగం అనుభవి స్తున్నాడే తప్ప పెన్షన్ దారుల కష్టాల గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. పెన్షన్‌లు పెంచకపోతే లక్షలాది మంది పెన్షన్ దారులు కాంగ్రెస్ కు దూరం అవుతారని అన్నారు. పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19న వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా సదస్సును నిర్వహిస్తు న్నామని ప్రతి గ్రామం నుండి పెన్షన్ దారులు కదలి రావాలని పిలుపు నిచ్చారు. ఈ జిల్లా సదస్సులో ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర,వి హెచ్ పి ఎస్ ఉమ్మడి జిల్లా నాయకులు కుశ కుమార్, విహెచ్‌పి ఎస్ వనపర్తి పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ శెట్టి విహెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకులుపి శ్రీనివాసులు,వి హెచ్ పి ఎస్ జిల్లా ఉప ఉపాధ్యక్షులు గట్టు స్వామి మాదిగ,ఎం ఎస్ పి వనపర్తి జిల్లా కో కన్వీనర్ గంధం లక్ష్మయ్య,బాజ శేఖర్,వి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొలకలపల్లి,పరశరాముడు మాదిగ,ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ మాదిగ,బండారి విష్ణు మాదిగ, వెంకటేష్ మాదిగ, నాగశేసు, శాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి : ఎంఈఓ



**కృష్ణ మేజర్ న్యూస్ :** విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో తప్పక నాణ్యత ప్రమాణాలు పాటించాలని మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్ అన్నారు. శుక్రవారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్‌తో కలిసి మండల విద్యాశాఖాధికారి మండలంలోని గురుజాల్‌లో ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆనంతరం తరగతి గదిలో ఉపాధ్యాయుల భోధన తీరును పరిశీలించి, విద్యార్థులచేత పాఠ్యాంశాలను చదివించి వారి శక్తి సామర్థ్యాలను ఎంఈఓ పరిశీలించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. భోజన నాణ్యతను విద్యార్థులను అడిగి తెలుసుకున్ని వారితో కలిసి ఎంఈఓ మధ్యాహ్న భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలు, నైపుణ్యాలు పెంపొందించేలా భోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మెనూ ప్రకారం ప్రతిరోజూ విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రతను తప్పక పాటించి తాజా కూరగాయలతో భోజనాన్ని రుచిగా వండాలని వంట నిర్వాహకులకు ఆయన పలు సూచనలు సలహాలు సూచించారు. వంట గదిలో భద్రపరిచిన బియ్యం, ఆహార పదార్థాల వాటి నాణ్యతలతో పాటు పాఠశాలలోని పలు రికార్డులు,రిజిస్టర్ లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, ఉపాధ్యాయురాలు కుర్షిదా, విద్యార్థులు పాల్గొన్నారు.

# 23న విద్యాసంస్థల బందు - వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్యవేదిక



**పాలమూరు మేజర్‌న్యూస్:** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల23న విద్యాసంస్థల బంద్ చేపట్టనున్నట్టు వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్యవేదిక నాయకులు భరత్, లక్ష్మణ్, సీతారాం, భాస్కర్లు తెలిపారు. పీడీఎస్ యు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని సురవరం వెంకటరమణ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏండ్లు గడిచినా విద్యారంగ సమస్యలు పరిష్కారానికి నోచుకో లేదన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్న విద్యాసంస్థలకు గత మూడేళ్లుగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడం లేదన్నారు. ఎనిమిది వేల కోట్ల రూపాయలు బకాయిలో ఉండడం వల్ల విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాలేజీ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని వేధిస్తున్నారని, ఫీజు కట్టలేని పేద విద్యార్థులు చదువును మధ్యలో ఆపి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని, కార్పొరేట్ విద్యా సంస్థల్లో అధిక ఫీజులను నియంత్రించాలని డిమాండ్తో విద్యాసంస్థల బంద్కు పిలుపునిస్తున్నామన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు యాదవ్ విద్యాసంస్థల యాజమాన్యాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బందుకు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్,పట్టణ అధ్యక్షులు సాయి, ఏఐ ఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శేఖర్, పిడిఎస్ జిల్లా నాయకులు సాయి, ఏఐఎస్ఎఫ్ నాయకులు జీవన్, దినకర్ పాల్గొన్నారు.

## ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ



**గండీడ్ మేజర్‌న్యూస్:** గండీడ్ మండలంలోని చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశా లలో విద్యార్థు లకు ప్రభుత్వం పంపిణీ చేసిన నోటు పుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి విద్యార్థులకు అందజేశారు. ప్రధాన ఉపాధ్యాయులు అరుణదేవి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నారు. కాబట్టి పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, బి.మల్లేష్, కె. వెంకటయ్య,కె.సికిందర్ పాల్గొన్నారు.

## డీఈఓ, ఎంఈఓ టీచర్, లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలి : పిడిఎస్‌యు డిమాండ్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** పిడిఎస్ యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నారాయణ పేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గ్రౌండ్ హై స్కూల్ గేటు ముందు విద్యార్థులతో గేటు ధర్నా నిర్వహించడం జరిగింది ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ లెక్షరర్ పోస్టులను భర్తీ చేయాలని అదేవిధంగా మౌలిక వసతులు కల్పించాలనీ పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ డిమాండు చేశారు ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి వరకు కేవలం ఒకే ఒక్కరు ఉపాధ్యాయులు ఉండి పాఠ్యాంశాలు బోధిస్తున్న దౌర్భాగ్య పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు చాలాపాఠశాలలో మూత్రశాలలు, మరుగుదొడ్లు రక్షిత మంచినీళ్లు, కంప్యూటర్లు లేని పాఠశాలలు ఉన్నా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి పట్టింపు లేకుండా బడిబాట కార్యక్రమాలు నిర్వహించి చేతులుఎత్తేసిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గు చేటు అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ విద్య వ్యవస్థ పై దృష్టి సారించి బలోపేతం చేయాలన్నారు కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఉమెన్స్ సైక్లింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**మక్తల్ మేజర్‌న్యూస్:** జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో ఈనెల 13న మక్తల్లో నిర్వహించిన, జిల్లా స్థాయి కేలో ఇండియా ఉమెన్స్ రోడ్డు స్పీడ్ సైక్లింగ్ 5 కిలోమీటర్ల పోటీలలో మండలపరిధిలోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎనిమిది మంది బాలికలు పాల్గొని, క్రీడా ప్రతిభను చాటి ఇండియా సౌత్ జోన్ ఉమెన్స్ సైక్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పిడి బి.రూప విలేకరుల సమావేశంలో తెలిపారు. కేలో ఇండియా సౌత్ జోన్ సైకిలింగ్ పోటీలకు ఎంపికైన బాలికలకు జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఈనెల 18న కర్ని పాఠశాలలో బాలికలకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేసి వారిని, పిడి బి రూపను ఘనంగా సన్మానించి అభినందించారు. పాఠశాల పిడి బీ.రూప మాట్లాడుతూ కే లో ఇండియా సైకలింగ్ పోటీలకు ఎంపికైన బాలికలు ఈనెల 20న హైదరాబాద్ బండ్లగూడ నాగోల్‌లో జరుగు జాతీయ స్థాయి సైకలింగ్ పోటీలలో పాల్గొంటారని ఆమె తెలిపారు. కేలో ఇండియా సైక్లింగ్ పోటీలకు ఎంపికైన బాలికలను, అందుకు కృషిచేసిన పిడి బి. రూపను పాఠశాల జిహెచ్ఎం వెంకటయ్య, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు, గ్రామ పెద్దలు అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం



**ఊట్కూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పగిడిమారి గ్రామంలో మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పంచాయతీ కార్యదర్శి లక్ష్మిదేవి, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అలీమ్, మహమ్మద్ అల్తాఫ్, ముగ్గులు (మార్కింగ్) వేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్ళను త్వరగా నిర్మించుకొని ప్రభుత్వం నుండి వచ్చే బిల్లులు పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అశోక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్

## - జడ్చర్లలో బిఅర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ - అభివృద్ధి కోసమా? బిఅర్ఎస్‌లో ఇమడలేకనా..!



**జడ్చర్ల అర్బన్, మేజర్‌న్యూస్:** జడ్చర్ల మున్సిపా లిటీ బిఅర్ఎస్ పార్టీ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షం లో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. చైర్ పర్సన్ తో పాటు బిఅర్ఎస్, బిజెపికి చెందిన మరో ఇద్దరు కౌన్సిలర్లు కూడా అధికార పార్టీ కండువాలు వేసుకోవడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. 2022 మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఅర్ఎస్‌పార్టీకి 27 కౌన్సిలర్ స్థానాలకు గాను 23 స్థానాలు రావడంతో 8వ వార్డుకు చెందిన ముదిరాజ్ మహిళ దోరేపల్లి లక్ష్మీ రవీందర్‌నీ చైర్‌పర్సన్‌గా, 15వ వార్డు పాలది సారిక నీ వైస్ చైర్ పర్సన్ గా కౌన్సిలర్లు ఎన్నుకున్నారు. అప్పటికి కాంగ్రెస్ పార్టీకి ఇద్దరు, బిజెపి పార్టీకి ఇద్దరు కౌన్సిలర్లు ఉండగా 2023 సార్వత్రిక ఎన్నికల సమయంలో బీజేపీ పార్టీ కౌన్సిలర్ కుమ్మరి రాజు కాంగ్రెస్ పార్టీ లో చేరగా ఎన్నికల తర్వాత తొమ్మిదవ వార్డు, ఒకటవ వార్డు, ఆరవ వార్డు లకు చెందిన కౌన్సిలర్లు అధికార పార్టీలో చేరడంతో కౌన్సిల్‌లో వారి సంఖ్య తొమ్మిది కి చేరింది. ఇదే సమయంలో గత ఏడాది చైర్ పర్సన్ లక్ష్మీ పై కొందరు బి అర్ ఎస్ కౌన్సిలర్లతో పాటు అధికార పార్టీ కౌన్సిలర్లు కూడా అవిశ్వాసం పెట్టడంతో గత ఏడాది సెప్టెంబర్ నెలలో కొత్త చైర్ పర్సన్ గా పుష్పలత ఎన్నికయ్యారు. కానీ ఆమె ఎన్నిక కంటే ముందే అనేక రకాల రాజకీయాలు నడిచి పార్టీ అధికాయకుడికి ఇష్టం లేకున్న చైర్ పర్సన్ గా ఎన్నుకునేందుకు ఆదేశాలు జారీ చేశారు. కానీ గత కొన్ని నెలలుగా మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో వీళ్లకు కొంత దూరం పెరగడంతో పాటు పట్టణ అభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు వస్తున్నాయి అంటూ ప్రస్తుత ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రకటించడంతో పార్టీలో చేరినట్లు విశ్వసనీయ సమాచారం. కానీ కొందరు కౌన్సిల ర్లు కూడా పార్టీ మారడం పట్టణంలో చర్చించ నియంగా మారింది. బిఅర్ఎస్‌పార్టీలో కొందరి వల్లే ఈ నిర్ణయం , చైర్ పర్సన్ కోనేటి పుష్పలత : బి అర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అంటే మాకు గోవరం ఉంది కానీ పార్టీలో కొందరు మాపై లేనిపోని మాటలు చెప్పడం మా మధ్య దూరం పెంచడం జరిగింది. అలాగే పట్టణ అభివృద్ధి తో పాటు మా వార్డు అభివృద్ధి కూడా ముఖ్యమే కాబట్టి పార్టీ మారేందుకు మేము నిర్ణయం తీసుకున్నాం. ఇటీవల పలు వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. మా కాలని ప్రజలు కూడా మమ్మల్ని నిలదీస్తున్నారు సమస్యలు పరిష్కరించమని అందుకే కాంగ్రెస్ పార్టీ లో చేరాం.

**వార్డు అభివృద్ధి కోసమే, ఉమాదేవి కౌన్సిలర్ :** మా వార్డులో అభివృద్ధి జరగక పోవడంతో కాలనీలో ప్రజలు నిత్యం పాలు సమస్యల పై అడుగుతుంటే ఏం చెప్పాలో అర్థం కావడం లేదు. మరో ఎనిమిది నెలల్లో పదవి సమయం ముగుస్తుంది మమ్మల్ని గెలిపించిన వారికి న్యాయం చేసేందుకు పార్టీ మారడం జరిగింది. ప్రజలు నిలదీస్తున్నారు, లలిత నాగరాజు : బిజెపి పార్టీ నుంచి ఒకే ఒక కౌన్సిలర్‌గా ఉన్నాను. పట్టణంలో ఇతర వార్డుల్లో అభివృద్ధి జరుగుతుంటే మా వార్డు ప్రజలు మాతో గొడవలు పడుతున్నారు. నిన్ను గెలిపిస్తే మా కాలానికి ఏం చేశావ్ అంటున్నారు కేవలం మా వార్డు అభివృద్ధి కోసమే పార్టీ మారడం జరిగింది.

# నూతన రేషన్ కార్డులపై ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం

## - కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి



**ఉర్కొండ, మేజర్ న్యూస్:** నూతన రేషన్ కార్డుల పై కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం హర్షనీయమని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాదారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకరులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలం నుండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా కాలయాపన చేసి ఎంతోమంది పేదలకు ఇబ్బంది కలిగించిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే ప్రతి పేద కుటుంబానికి బియ్యం అందించాలనే ప్రధాన సంకల్పంతో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని.. ఇది దొరల ప్రభుత్వం కాదని, ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లతో పాటు ప్రతి సంక్షేమ పథకం అందించడానికి రేషన్ కార్డులు ఉపయోగపడతాయని ఇది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని పేర్కొన్నారు. రైతును రాజుగా చేసే ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని కొనియాడారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమీ, యువజన కాంగ్రెస్ నాయకులు మధు రెడ్డి, కొండల్, శ్రీశైలం, యూనిస్, షాకీర్ జగదీశ్, తదితరులు ఉన్నారు.

# ఎరువుల కొరత లేకుండా ఉండాలి

## - ఎమ్మార్పీ రేట్లకే ఎరువులను విక్రయించాలి
## - ఫార్మర్ రిజిస్ట్రీ కంపల్సరీ ఉండాలి ఏడిప సంగీతలక్ష్మి ఏవో శ్రీలత



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని రైతు వేదిక నందు డీలర్ల సమావేశంలో రైతులందరికీ ఏఈవోలు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించాలి. అలాగే మండలంలోని ఎరువుల డీలర్లు అందరూ ఎరువుల కొరత లేకుండా ఎమ్మార్పీ రేట్లకే విక్రయించాలని తెలిపారు అలాగే ఎరువులను ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువులను విక్రయించాలని తెలిపారు. కృత్రిమ కొరత లేకుండా చూడాలని తెలిపారు. డీలర్లు ఎరువులను అధిక ధరలకు విక్రయించినట్లయితే వారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఎరువులు కొన్న రైతులందరికీ బిల్లులను తప్పకుండా ఇవ్వండి.ఏఈఓలందరూ కూడా ఫార్మర్ రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తిచేయాలని తెలియజేశారు. ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్)ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించింది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుంది. రైతుకు ఆధార్ కార్డ్ ఏ విధంగా అయితే గుర్తింపు ఉంటుందో అలానే భూమి కలిగిన ప్రతి రైతుకు కార్డ్ అనగా భూధార్ కార్డ్ అనేది తప్పనిసరిగా చేసుకోవాలి. భూధార్ కార్డ్ చేసుకోవడానికి చాలా తక్కువ టైం ఉన్నది కావున ప్రతి రైతు మీ గ్రామ ఏఈఓని కలిసి చేయించుకోండి. ఇప్పుడు ఈ రిజిస్ట్రీ చేసుకోకపోతే భవిష్యత్తు లో ఈ భూధార్ కార్డ్ అనేది ప్రతి పథకం అమలుకి ప్రామాణికం అవుతుంది. రైతుకు భూ ఆధార్ కార్డ్ లేకపోతే భవిష్యత్తు లో మీకు ఏ పథకం వర్తించదు. ప్రస్తుతం ఉన్న అధికారులు ప్రతి రైతుకు రిజిస్ట్రీ చేసుకో మని చెప్తున్నా ముందుకు రావడం లేదు. ఇప్పుడు చేసుకోకుండగా ఈ పథకం చివరి తేదీ ఐపోయినక మరల చేయడానికి రాదు దయచేసి అందరూ రైతులు ఇది గమనించి మీ యొక్క గ్రామ ఏఈఓ లని కలిసి చేయించుకోగలరు దీనికి కావాలిసినవి భూమి పాస్బుక్ ఆధార్ కార్డ్ ఆధార్‌కి లింక్ ఉన్న ఫోన్ నెంబర్(తప్పనిసరిగా మీ యొక్క ఫోన్ ఓటీపీ లని నేరుగా మీ ఫోన్ తీసుకొని వచ్చి ఏఈఓ కలిసి చెప్పగలరు.

**నోట్:** దయచేసి అందరూ రైతులకి మీ యొక్క ఫోన్‌కి వచ్చిన ఓటీపీలని వేరే ఏఇతర వ్యక్తులకి చెప్పకండి.చాలా రకమైన స్కామ్స్ మోసాలు జరుగుతున్నాయి కాబట్టి నేరుగా మీ అధికారిని కలిసి చేసుకోండి. ఈ కార్యక్రమంలోని ధరూర్ మరియు కేడిదొడ్డి మండలాల డీలర్లు మరియు ఏఈవోలు కేటి దొడ్డి ఎంఏవో రాజా వర్ధన్ రెడ్డి ఏవో టెక్నికల్ ఇంచార్జ్ సాజిద్ మండల డీలర్లు సీతారాములు, మల్లికార్జున్ రెడ్డి, సుధాకర్ రెడ్డి నెట్టెంపాడు సురేష్, పాగుంట గోపి , గూడెం దొడ్డి నరసింహులు రఘు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపిక



మాగనూర్ మేజర్ న్యూస్ : మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు వి.శ్రావణి,డి.అఖిల తమ సత్తా చాటి జాతీయస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్(పీడీ) రాకేష్ శర్మ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 13 ఆదివారం మక్తల్ లో "సైక్లింగ్ అసోసియేషన్" ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి ఉమెన్స్ సైక్లింగ్ పోటీలు నిర్వహించారు. ఆ పోటీల్లో హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. శుక్రవారం మక్తల్ పట్టణంలో పశుసంవర్ధక డైయిరీ అభివృద్ధి, క్రీడాశాఖ మంత్రివాకిటి శ్రీహరి విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయస్థాయి క్రీడల్లో తమ సత్తాచాటి రాణించాలని మంత్రి అభినందించారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 20న హైదరాబాద్లో జరిగే జాతీయస్థాయి ఉమెన్స్ సైక్లింగ్ పోటీలలో పాల్గొంటారని పిడి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి ,ఉపాధ్యాయులు వెంకట్రాములు, ఓబయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన కాంగ్రెస్ నాయకులు గట్టు మన్నెం



పెద్దమందడి మేజర్న్యూస్: తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని వనపర్తి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు మన్నెం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి మొదటిసారి వనపర్తి నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా గురువారం మంత్రి వాకిటి శ్రీహరిని గట్టు మన్నెం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో మంత్రి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డ్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కార్యకర్తలను పరిచయం చేస్తూ గట్టు మన్యం గురించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని తన ఉద్యోగాన్ని వదులుకొని సర్పంచి పదవికి పోటీ చేసి ప్రత్యర్థులు ఓటమికి గట్టు మన్యం విజయ కేతనం చేస్తూ గ్రామంలో మంచి కార్యక్రమాలను చేస్తూ తన సహకారాన్ని పార్టీ కోసం కూడ నేటికీ ప్రయత్నిస్తున్నారని మండలంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ప్రతి కార్యక్రమంలో వారి సహకారాన్ని అందిస్తూ మండల స్థాయి కార్యక్రమంలో కూడ తనకిచ్చిన బాధ్యతను ముందుకు తీసుకు వెళ్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. గట్టు మన్యం ను అభినందించిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నంది ఎల్లయ్య, వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, మాజీ పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు పెంటన్న యాదవ్ ఇతరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు అంకిత భావంతో కృషి చేయాలి

### - పిహెచ్సి వైద్య అధికారి.శిరీష



చిన్నచింతకుంట. మేజర్ న్యూస్: చిన్న చింతకుంట మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శిరీష మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించాలని సూపర్వైజర్లు ఏఎన్ఎం ఆశ వర్కర్లకు సూచించారు పారిశుధ్య కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలని ఓపెన్ ప్లాట్లు జనావాసాల మధ్య ఎక్కడైనా నీరు నిల్వ ఉన్నట్లయితే ఆయిల్ బాల్స్ వేయాలని దోమలు వ్యాప్తి చెందకుండా ఫాకింగ్ చేయించాలని ఆమె తెలిపారు ప్రతి ఇంటిని ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు సందర్శించాలని ఇంటి లోపల పరిసరాలలో నిలువ నీరు చెత్తాచెదారం లేకుండా చూసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు ఏఎన్ఎం లు. ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల పట్ల వివక్షత చూపిస్తే సహించే ప్రసక్తే లేదు

**- రైతులకు కావలసిన ఎరువులను తక్షణమే సరఫరా చేయాలి**

**- మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి**



మక్తల్ మేజర్న్యూస్: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల వివక్షత చూపిస్తే సహించే ప్రసక్తే లేదని రైతులకు కావాల్సిన ఎరువులను తక్షణమే అందించాలని మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు శుక్రవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద యూరియా కొరతకు నిరసనంగా ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులను నిలువుగా మోసం చేసిందని గత పది రోజుల నుంచి యూరియాలేక రైతులు నానా ఇబ్బందులు పడుతూ క్యూ లైన్ లో పాసుబుక్కులు ఆధార్ కార్డులు తమ నిరాశనలను తెలియజేసిన ఈ ప్రభుత్వానికి ఏమాత్రం కనిపించడం లేదన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో కొమ్ముకై రైతులను కష్టాలపాలు చేయడం జరుగుతుందని ఇది తెలంగాణలో సాధ్యం కాదనే విషయాన్ని ఆయన గుర్తించుకోవాలని తెలిపారు.గత కెసిఆర్ ప్రభుత్వ హయంలో ఎప్పుడైనా రైతులకు ఏదైనా ఇబ్బంది కలిగిందా అని వారు అన్నారు రైతు సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా కేసీఆర్ ప్రభుత్వము రైతులకు కావలసిన ప్రతి విషయంలో ముందుచూపుతో పని చేసిందన్నారు. ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు గుమ్మకై రైతులకు రావలసిన యూరియా ఇతర ప్రాంతాలకు విక్రయిస్తున్నారని రైతులకు ఏ కష్టమొచ్చినా నియోజకవర్గంలో తను రైతు పక్షాన ముందు ఉంటాను అనే విషయం అధికార పార్టీ నాయకులు గుర్తించుకోవాలని ఆయన అన్నారు.ప్రభుత్వంలోని అధికారుల ప్రజాప్రతినిధుల మెడలు వంచిరైతుల సమస్యల కోసం నిత్యం పోరాడుతానని రైతుల పక్షాన మాట్లాడుతుంటే స్థానిక మంత్రి అజ్ఞానము చదువు ఏ మాత్రంలేని అవివేకుల తోటే ఏదో ఎదురు దాడి అంతమాత్రాన భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.అదృష్టవశాత్తు మంత్రి పదవి పొందిన మీరు ఈ నియోజకవర్గంలో అభివృద్ధి కోసం నిస్వార్థంగా పనిచేస్తే దానికి ఎప్పటికీ మేము మద్దతు ఇస్తామని తెలిపారు చిల్లర మల్లార్ల అక్షరం జ్ఞానం లేని వాడితో మాట్లాడిస్తే నీ స్థాయి తగ్గుతుందని తెలిపారు నియోజకవర్గం ఏదైనా అభివృద్ధి సాధించిందంటే అది చిట్టెం కుటుంబం ద్వారా సాధ్యమైంది అనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు దిగజారుడు విమర్శలకు పాల్పడితే అదే స్థాయిలో తిరిగి సమాధానం చెప్పడం ఖాయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, మక్తల్ పట్టణ పార్టీ అధ్యక్షుడు చిన్న హన్మంతు, సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీమాగనూర్ మండల అధ్యక్షుడు కె ఎల్లారెడ్డి,మహేశ్వర్ రెడ్డి శివరాజ్ పటేల్ మాజీ జెడ్పిటిసి అరవింద సుధాకర్ కొత్త కాపు గోవర్ధన్ రెడ్డిదండు అయ్యప్ప సాయిలుగౌడ్ శివప్ప శంకర్ అన్వర్ హుస్సేన్ చదపురం అశోక్ కుమార్ గౌడ్ జుట్ల శంకరు బందారి ఆనందు జుట్ల సాగరు బెల్లం శ్రీనివాసులు కర్ని నారాయణరెడ్డి మారుతి గౌడు వసంత్ గౌడ్ రామకృష్ణారెడ్డి సంగమడ శ్రీనివాస్ రెడ్డి సత్య రెడ్డి శంకర్ రెడ్డి మహమూద్ మనన్ కె అంజనేయులు అశోక్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి పవన్ కుమార్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక, మట్టిని అందించేందుకు తగిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**



గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్: జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా స్యాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ గృహాల నిర్మాణం కొరకు కావలసిన ఇసుక మట్టి లభ్యతపై కమిటీ సభ్యులతో చర్చించడం జరిగినది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు అవసరమైన ఎనిమిది ట్రాక్టర్ల ఇసుకను, ఎనిమిది ట్రాక్టర్ల మట్టిని అందించి పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ట్రాక్టర్ ఇసుకకు రూ. 100/- , మట్టికి రూ. 400/- చొప్పున వసూలు చేయాలన్నారు. వినియోగదారులు సంబంధిత తహసిల్దార్ ద్వారా దరఖాస్తు చేసుకున్నట్లయితే పరిశీలించి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక తవ్వకాలు పూర్తి పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సరఫరా వ్యవస్థను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సరఫరా ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరగాల్సిందిగా, ప్రతి ట్రాక్టర్ పంపిణీకి సంబంధించిన సమాచారం ఖచ్చితంగా నమోదు చేసి,తగిన రికార్డులను సమగ్రంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అవసరమైన ఇసుక, మట్టి వంటి నిర్మాణ సామాగ్రిని లబ్ధిదారులకు కనిష్ట ధరలకు అందజేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు ఈ వనరులను వినియోగించుకొని, త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, ఏ.డి. మైన్స్ వెంకట రమణ, డిపిఓ నాగేంద్రం, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాస్,మిషన్ భగీరథ ఈ ఈ శ్రీధర్ రెడ్డి, భూగర్భ జల శాఖ అధికారి మోహన్ రావు, ఉద్యాన శాఖ అధికారి అక్బర్, మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రాజెక్ట్ అధికారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయె స్థానిక సంస్థల్లో ప్రజలు బీఆర్ఎస్ పక్షాన నిలుస్తారు

**- కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి**



కొత్తపల్లి మేజర్ న్యూస్: రాబోయె స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీ పక్షాన నిలుస్తారని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఓడిస్తారని తెలిపారు. శుక్రవారం కొత్తపల్లి మండలం దుప్పటిగట్టు గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు,కార్మికులు,విద్యార్థులు,మహిళలు అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ పథకాలు అందక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం అనివార్యమేనని అన్నారు.ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు,6 గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమై ప్రజలలో చులకన అయ్యిందని ఎన్నికల అనంతరం గ్యారంటీగా రైతు భరోసా ఎత్తివేస్తారని జోస్యం చెప్పారు.ప్రజలలో కేసీఆర్ పట్ల,బీఆర్ఎస్ పార్టీ పట్ల మళ్ళీ ఆదరణ పెరిగిందని ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని ఎన్నికలలో పోరాడాలని కార్యకర్తలకు సూచించారు.నాయకులు,కార్యకర్తలు ఏవిధంగా వ్యవహరించాలో ప్రజలకు చేరువ కావాల్సిన వ్యూహాలను ఆయన వివరించారు.ప్రభుత్వ మెడలు వంచి హామీలు అమలు చేయాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోస్గి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వీరారెడ్డి, మద్దూరు మండల అధ్యక్షుడు వంచర్ల గోపాల్,తాలూకా లీడర్ ఎండీ సలీం,లీడర్లు, నెల్లి రాములు, బసిరెడ్డి ఉమ్మడి మద్దూరు మండలంలోని ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
19 జులై 2025

## 25 న జరిగే జిల్లా మహాసభ లను జయప్రదం చేయండి




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** అఖిలభారత ఐక్య రైతు సంఘం మహాసభ కోటకొండ గ్రామంలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యాలయం ప్రతినిధులతో రైతు సంఘం సమావేశం జరిగింది సమావేశాని ఉద్దేశించి అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, సిపిఐ ఎంఎల్ మాస్లైన్ డివిజన్ కార్యదర్శి కే కాశీనాథ్ హాజరై మాట్లాడుతూ దేశంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తూ రైతులు వ్యవసాయంపై పెట్టిన పెట్టుబడికి అదనంగా 50% కలిపి ధర నిర్ణయించి 2022 సంవత్సరం నాటికి దేశ రైతందాన్ని రెట్టింపు ఆదాయంతో ధనవంతులుగా మారుస్తామని హామీ ఇచ్చింది. దీనికి పూర్తి భిన్నంగా రైతాంగ సమస్యలు ఏ మాత్రం పట్టించుకోకపోవడమే కాకుండా దేశానికి అన్నం పెట్టే రైతన్నకు సున్నం పెట్టే విధంగా రైతుకు నష్టం కలిగించె విధంగా కార్పొరేట్లకు,పెద్ద పెద్ద పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలను తీసుకోవడం,సరైనది కాదన్నారు కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి బి నరసింహ, అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పిఆర్సిని వెంటనే ప్రకటించాలి
## ఐదు డిఏలను మంజూరు చేయాలి



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండలంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతమైంది. మండలంలోని పలు పాఠశాలలైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధరూర్, జాంపల్లి, బురెడ్డిపల్లి, మార్లబీడు, ర్యాలంపాడు, రేవులపల్లి, మన్నాపురం తదితర పాఠశాలల్లో ఈ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. సంఘ ప్రధాన కార్యదర్శి ఐ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ 317 బాధితులకు అండగా ఉంటామని అదేవిధంగా వెంటనే ఐదు డిఏలు మంజూరు చేయాలని, పిఆర్సిని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపియూఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ. శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర సభ్యులు వి. నరేష్ తో పాటు వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో స్పందించి సంఘం పట్ల తమ మద్దతును తెలిపారు. సభ్యత్వ నమోదులో పాల్గొన్న వారిలో జి. నాగరాజు, జగన్మోహన్ రెడ్డి, వెంకటేష్, ఆంజనేయులు, చక్రవర్తి, నరేష్, ఎస్. రవి, సుంకన్న, వీరేష్, శ్రీకాంత్, మోహన్ రవి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులలో సంఘటిత స్ఫూర్తిని, ఐక్యతను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు టిపియూఎస్ నాయకులు తెలిపారు.

## వేగంగా జరుగుతున్న వాగు బ్రిడ్జి నిర్మాణం పనులు



**కేటి దొడ్డి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పాతపాలెం, నీలవాల్లి, నెట్టెంపాడు, జూరాల ప్రాజెక్టుకు వెళ్లే మార్గంలో ఉన్న వాగు బ్రిడ్జి నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయి. కానీ ప్రయాణికులకు వెళ్లేందుకు పక్కన ఏర్పాటు చేసిన మట్టి రోడ్డు విస్తీర్ణం తక్కువగా ఉండడం ద్వారా ప్రయాణికుల ఇబ్బంది పడుతున్నారు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మట్టి రోడ్డును విస్తీర్ణం పెంచి హైట్ పెంచాలని వాహనదారులు కోరారు పక్కనే ఉన్న వాగు నీరు రోడ్డుపైకి వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని తెలిపారు.

## స్వామీజీ ఆశీస్సులు అందుకున్న రమేష్ చారి



**మల్దకల్ మేజర్ న్యూస్:** అఖిలభారత బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ లోని నరసారావు పేట లో ఇటీవల సన్మానింపబడి జీర్ణ దేవాలయ ఉద్దారక బిరుదును పొంది ప్రశంసా పత్రం అందుకున్న శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకుడు రమేష్ చారిని ఉత్తరాది మఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సత్యాత్మ తీర్థ శ్రీపాదుల వారు మహబూబ్నగర్ లో శుక్రవారం శ్రీ మూల రాముని పూజ అనంతరం ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం సభ్యులు ఉన్నారు.

## ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తుంటే చోద్యం చూస్తారా

### - అచ్చంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలం అన్యాక్రాంతం




**అచ్చంపేటఅర్బన్ మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలం అన్యాక్రాంతం కావడాన్ని నిరసిస్తూ బీజేపీ అచ్చంపేట శాఖ మున్సిపల్ కమిషనర్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు ఎన్నో ఏండ్లుగా కళాశాలలో ఈ తాలూకాకు సంబంధించిన ఎందరో చదువుకుంటున్నారు ఆ జూనియర్ కళాశాల ప్రస్తుతం శ్రీశైలం రోడ్డుపై ఉన్న విషయం అందరికీ తెలిసిందే అట్టి కళాశాలకు సంబంధించిన స్థలం కోట్లాది రూపాయల విలువైనదని అట్టి స్థలాన్ని కొందరు అక్రమంగా వారి పేర్లపై బదలాయించుకున్నరు. ఇట్టి విషయంపై బీజేపీ బృ%శీ%దం అధికారులను కలవడం జరిగింది. ఆ స్థలాన్ని ఆక్రమించుకున్న వారికి ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని మున్సిపల్ కమిషనర్ ని కోరడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, అధికారులను ఒక్కటే అడుగుతున్నామని ఎన్నో సంవత్సరాలుగా కళాశాల పేరుపై ఉన్న భూమి ఇప్పుడు ఉన్నఫలంగా ప్రయివేట్ వ్యక్తుల పేరట ఎలా మారుతుందని ప్రశ్నించారు. దీనికి సహరించినవారు ఇప్పుడు సహకరిస్తున్న వారు ఎవరని ప్రశ్నించారు. ఆ విలువైన భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందా లేదా తెలుపాలని కోరారు. ఈ స్థలము కళాశాలకు ముందు భాగమని మరి కళాశాలను మూసివేస్తారా ఏమిటని అడిగారు. ముఖ్యమంత్రి ఉన్న నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేపడుతున్నామని ఒకపక్క చెబుతూ మరోపక్క ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తుంటే చోద్యం చూస్తారా అని అడిగారు ఇట్టి విషయమై "ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో చదువుకున్న పూర్వపు విద్యార్థులను ఏకంచేసి "కళాశాల పరిరక్షణ సమితి" పేరిట ఉద్యమిస్తామని తెలిపారు. అచ్చంపేట పట్టణంలో ఎంతో విలువైన ప్రభుత్వ స్థలాలు కబ్జాదారుల చేతుల్లోకి పోతున్నాయని త్వరలో అన్ని ఆధారాలతో సహా బయట పెడతామని తెలిపారు. ఈ విషయంలో అధికారులు జాగ్రత్తగా ఉండాలని ఎలాంటి ప్రలోభాలకు లొంగకూడదని కోరారు, అలా జరిగితే తరువాత అయినా తప్పు చేసిన వారిగా మిగిలిపోతారని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాత్లావత్ మంగ్యా నాయక్ , మొక్తాల రేణయ్య , మండికారి బాలాజీ, బలమూర్ జానకి , బీజేపీ పట్టణ అధ్యక్షుడు గండు శ్రీనివాసులు , బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ బండారు రామచంద్రయ్య , బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందూలాల్ , బిజెవైఎం అధ్యక్షుడు శివచంద్ర , పట్టణ ప్రధాన కార్యదర్శి అంతటి వెంకటేష్ , మాజీ బీజేపీ జిల్లా కార్యదర్శి బట్టి జగదీష్ గౌడ్ , భయ్య రాజులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బందును విజయవంతం చేయండి

### - వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్యవేదిక



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 23న జరిగే విద్యాసంస్థల బంద్ కు పిలుపునిచ్చారు.ఈ బంద్ ను విజయవంతం చేయాలని పీడీఎస్ యు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో సురవరం వెంకటరమణ భవన్ లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి భాస్కర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్ పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ లు మాట్లాడుతూ ,రాష్ట్రంలో కాంగ్రెస్ గవర్నమెంట్ ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న విద్యాసంస్థలను గాలికి వదిలేయడం జరిగింది. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్న విద్యాసంస్థలకు గత మూడు సంవత్సరాల నుండి రావలసిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ఎనిమిది వేల కోట్ల రూపాయలు బకాయిలో ఉండడం వలన ఆ విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి అనేక రకాలైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. కాలేజీ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని వేధిస్తున్నారు .వేల రూపాయలు ఉన్నందువల్ల ఫీజు కట్టలేని విద్యార్థులు చదువులను మధ్యలో నిలుపువేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. గత ప్రభుత్వం మన ఊరి మనబడి అనే కార్యక్రమం పెట్టి ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న మూత్రశాలలను మరుగుదొడ్లను వంటశాలలను పాత బిల్డింగ్లను కూల్చివేసి కొత్తవి కడతామని చెప్పి వదిలేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలు వేసి కనీసం విద్యార్థులకు అందించవలసిన మూత్రశాలలు మరుగుదొడ్లనైన నిర్మించకపోవడం వల్ల విద్యార్థులు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొని ఉంది అమ్మాయిలు అబ్బాయిలు బయటికి వెళ్లడం వల్ల అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే భవనాలు మరుగుదొడ్లు మూత్రశాలలో వంట గదులను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కార్పోరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలు చట్టాల ప్రకారం ఈ ఒక్క ప్రైవేటు కార్పోరేట్ విద్యా సంస్థను నడవడం లేదు ఎవరికి వారే ఇష్టానుసారంగా ఫీజుల దండను చేస్తున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్య సంస్థలో పకడ్బందీగా అమలు చేయాలి. తదితర డిమాండ్స్ పైన జూలై 23 వ తారీఖు నాడు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థలకు బంధు పిలుపునివ్వడం జరిగింది. ఈ బందుకు ప్రైవేటు, కార్పొరేటు, విద్యాసంస్థల యజమాన్యాలు అట్లాగే విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ పట్టణ అధ్యక్షులు సాయి ఏఐ ఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శేఖర్, పిడిఎస్ జిల్లా నాయకులు సాయి, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

### - పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి




**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శుక్రవారం (ఎస్ ఎఫ్ ఐ ) భారత విద్యార్థి ఫెడరేషన్ మండల మాజీ అధ్యక్షులు మోహన్,జోషి అధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులచే పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో రెండు రోజుల పాటు సర్వే చేయగా 44 ప్రభుత్వ పాఠశాలలు,9 ప్రవేట్ పాఠశాలలో విద్యార్థులు 6400 మంది విద్యార్థులు చదువుతున్నారు.కావున విద్యార్థులకు సరిపడే తరగతి గదులు లేవు, మరియు మరుగుదొడ్లు కూడా లేవు, అలాగే విద్యార్థుల సంఖ్యకు సరి పడే ఉపాధ్యాయులు లేక విద్యార్థులు నష్టపోతున్నారు అన్నారు.కావున ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేసి మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థుల బాధలు తీర్చాలన్నారు, అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎం ఈ ఓ,డీ ఈ ఓ పోస్టలను భర్తీ చేసి విద్యాశాఖ మంత్రి ని కేటాయించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8000 కోట్లకు పైగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేయాలని అన్నారు. గత టీ ఆర్ ఎస్ ప్రభుత్వం కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చి గాలికి వదిలేసిందని,కనీసం ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా అమలు చేయాలని డిమాండ్ చేశారు,దామరగిద్ద మండలం కు సంబంధించిన గురుకుల హాస్టల్ దామరగిద్ద ప్రాంతంలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కరించకపోతే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్,మరియు ఎం ఎల్ ఏ కార్యాలయం ముట్టడిస్తామని తదితర డిమాండ్లతో డిప్యూటీ ఎమ్మార్వో ప్రవీణ్ కూమార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్, ఎస్ ఎఫ్ ఐ నాయకులు మాహేష్,కన్నప్ప, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పై బందోబస్తును పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ జానకి



**బాలానగర్, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గంలోని జట్రపోలు ప్రాంతానికి శుక్రవారం వెళ్తున్న నేపథ్యంలో మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ జానకి బాలానగర్ మండల కేంద్రంలో పోలీస్ బందోబస్తును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా 44వ జాతీయ రహదారిపై పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేసి పలు సూచనలు సలహాలు చేశారు. సీఎం వచ్చి పోయేంతవరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు ఉన్నత అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు స్థానిక ఎస్ఐ లెనిన్ గౌడ్ తో పాటు జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్ తదితర అధికారులకు పలు రకాల సూచనలు చేశారు. ఈ సందర్భంగా జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్ మహబూబ్ నగర్ జిల్లా ముఖద్వారం అయిన జీవీకే నవోపాన్ పరిశ్రమ నుంచి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం విశేషం.

### నేడు కోయిల్‌కొండ మండలంలో ఎమ్మెల్యే పర్యటన



**కోయిలకొండ మేజర్ న్యూస్:** నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి శనివారం కోయిలకొండ మండలంలో పర్యటించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వైవిధ్యాసాగర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కోయిలకొండ, అంకి ళ్ల ,రాంపూర్ నిర్మించనున్న సబ్ స్టేషన్ ల శిలాఫలకాల ను ప్రారంభిస్తారని తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రమైన కోయిలకొండలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం, నూతన రేషన్ కార్డుల పంపిణీ, కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు, హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి యాదవ్ కుమార్, నరేష్ గౌడ్, అఖిల్ నాయక్, దిలీప్, యాదయ్య గౌడ్ , మాణిక్యం , వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఎన్నిక



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండలంలోని జంగం రెడ్డిపల్లి, గండీడ్,కొమిరెడ్డిపల్లి గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయంకులు, కార్యకర్తల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. జంగం రెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కోస్గి మొగులయ్య,గండీడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వేపూరి చిన్న హన్మయ్య,బాబ్రీ,కొమిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రాజు లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ చేపట్టే కార్యక్రమాలను నిర్వర్తిస్తూ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు నరసింహారావు, పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, వెంకన్న గౌడ్, వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హరిందర్ రావు,భగవంతు రెడ్డి, గుముడాల చెన్నప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆకాండ భజనలో 9 వ సారి పాల్గొన్న అలుగుమీది ఆంజనేయ స్వామి దేవాలయ భజన మండలి:



ధన్వాడ మేజర్ న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానంలో హరినామ సంకీర్తన 9వసారి అలుగుల ఆంజనేయస్వామి భజన మండలి వారు పాల్గొని ఆకాండ భజన చేశారు. బృందం అధ్యక్షుడు కందూర్ శ్రీనివాస్ రెడ్డి ముసిలి గారి నరసింహులు నీరటి వెంకటయ్య మేస్త్రి లక్ష్మణ కప్ లిస్టు నర్సింలు గుండ్లకుంట రాము రామాంజనేయులు ఆర్కోటి వెంకటరెడ్డి వల్కే ఆనంద్ ముత్యం నవీన్ తమ్మలి కృష్ణయ్య మింత్రీ అంజిలమ్మ కోతి రాజు మొదలగువారు హరినామ సంకీర్తన పాల్గొన్నారు.

## మొసలి ఉంది జాగ్రత్త



**మాగనూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న సామాను చెరువులో మొసలి ఉందని ప్రజలు, గొర్ల కాపరులు, రైతులు, చెరువు వద్దకు ఎవరు వెళ్లవద్దని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ డి. వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం ఈ మేరకు వారు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.గత కొన్ని రోజుల క్రితం చెరువులో ఉన్న మొసలి చెరువు గడ్డపై ప్రతి రోజూ సేద తీరుతో ఉన్న దృశ్యాలు గ్రామ ప్రజలు, బాటసారులకు కంటపడడంతో భయాందోళనకు గురై అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో పరిశీలించిన అధికారులు బుధవారం చెరువులో మొసలి ఉన్నట్లు గుర్తించి చెరువు సమీపంలో ముసలి ఉన్నట్లు డి ఎఫ్ ఓ నారాయణపేట వారి ఆదేశాల మేరకు హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటుమని తెలిపారు. కాబట్టి గ్రామ ప్రజలు, గొర్ల కాపర్లు, బాటసారులు, చెరువు సమీపంలో ఉన్న రైతులు, మత్స్యకారులు ఎవరు కూడా చెరవు దగ్గరకు వెళ్ళవద్దని ఫారెస్ట్ అధికారి హెచ్చరించారు.

## మాజీ సర్పంచ్‌లను ముందస్తు అరెస్ట్ చేసిన రూరల్ పోలీసులు



**వనపర్తి రూరల్ మేజర్‌న్యూస్:** వనపర్తి పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద సర్పంచుల పెండింగ్ బిల్లులపై హైదరాబాదులో ధర్నా కు వెళుతున్నారని ఆరోపణలపై వనపర్తి మండల మాజీ సర్పంచ్ లను ముందస్తు అరెస్టు చేసిన వనపర్తి రూరల్ పోలీసులు. ముందస్తు అరెస్టు చేసిన వారిలో పెద్దగూడెం మాజీ సర్పంచ్ కొండన్న, రాజపేట మాజీ సర్పంచ్ జ్యోతి మాధవరెడ్డి, అచ్యుతాపురం మాజీ సర్పంచ్ శారద ఆశన్న నాయుడు, మెంటపల్లి మాజీ సర్పంచ్ రామకృష్ణ, చిట్యాల మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, చందాపురం మాజీ సర్పంచ్ చిన్నారెడ్డి, రాజపేట రఘు వర్ధన్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మాణిక్యం, అగ్రహారం నరసింహ, మహేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రోస్టర్ విధానంతో మాలలకు తీవ్ర అన్యాయం

### జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ : గ్యాంగ్ హనుమంతు



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** ఎస్సీ వర్గీకరణలో అనుసరించిన రోస్టర్ విధానంతో ప్రభుత్వం మాలలకు తీవ్ర అన్యాయం చేసిందని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ గ్యాంగ్ హనుమంతు తెలంగాణ ప్రభుత్వం పై మండిపడ్డారు. విశ్వవిద్యా లయంలో భర్తీ చేసిన 35 అధ్యాపకుల పోస్టుల్లో మాలలకు ఒక్కటి కూడా దక్కలేదు అని,48 డెంటల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల్లో ఒకటి దక్కింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక వర్గాన్ని వెనకేస్తూ మాలల గొంతు కోశారు. వర్గీకరణ విధానంలో మార్పులు చేయకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. అదేవిధంగా పోస్టులు 50 ఉంటే ఈ డబ్ల్యూ ఎస్ రెడ్డిలకు 5 వస్తే మాలలకు రెండు మాత్రమే ఒకటి లేడీస్ ఒకటి జెంట్స్ కు వస్తున్నాయి. కాబట్టి ఈ రోస్టర్ విధానాన్ని మార్చకుంటే వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్రంలోని మాలలు ఏకమై తగిన గుణపాఠం చెప్తామన్నారు.

## భక్త మార్కండేయ శివాలయంలో గోరింటాకు సంబరాలు.



అచ్చంపేట మేజర్ న్యూస్ : ఆషాఢమాసం చివరి శుక్రవారం సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు. పద్మశాలి మహిళ సంఘం ఆధ్వర్యంలో మహిళలు మెహందీని తయారుచేసుకొని ఒకరికొకరు అలంకరించుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు దాసపత్రి శకుంతల మాట్లాడుతూ గోరింటాకు యొక్క విశిష్టతను, దాని వల్ల కలిగే ఉపయోగాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో శకుంతల, గీత, హైమావతి, కల్యాణి, నిర్మల, ప్రశాంతి, రాజేశ్వరి, బాలకిష్టమ్మ, జంగమ్మ, కృష్ణవేణి, నారాయణమ్మ, తిరుపతమ్మ లు పాల్గొన్నారు.

### మూడో నమ్మకాలతో ప్రజలను మోసం చేస్తున్న వారిని కట్టినంగా శిక్షించాలి: మాజీ ఎంపీటీసీ గౌని శ్రీనివాస్ ముదిరాజ్

**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలం లోని యంనాన్ పల్లి గ్రామం హనుమాన్ దేవాలయం దగ్గర నాకు పూనకం వస్తుంది అని చెప్పి ప్రజలకు మూడో నమ్మకాన్ని కల్పిస్తూ మోసం చేస్తున్నాడు ఈ విషయంపై చర్య తీసుకోవాలి. గౌని శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ తెలిపారు. ప్రతి శనివారం అమావాస్య రోజు ప్రజలతో 200 రూపాయలు టోకెన్ తీసుకుంటూ, రాగిరేకులకు, నిమ్మకాయలకు, పచ్చి టెంకాయకు డబ్బులు తీసుకుంటూ అమాయకపు ప్రజలకు లేని పోనివి చెబుతూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ, మూడో నమ్మకాలపై మళ్లిస్తున్నారు. ప్రతి శనివారం మరియు అమావాస్య రోజు భక్తులు గ్రామ ప్రజలు మహిళలు అధికంగా గుడికి వెళుతూ ఉంటారు. ఈ హనుమాన్ దేవాలయంలో పూనకం వచ్చినట్టు ఊగుతూ గుడికి వచ్చే భక్తులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. మూఢనమ్మకంపై ప్రజలను నమ్మిస్తూ డబ్బులు వసూలు చేస్తూ అమాయకపు ప్రజలను మోసం చేస్తున్నాడు. హనుమాన్ దేవాలయ పూజారికి ప్రభుత్వం ద్వారా నెలకు పదివేల రూపాయలు గౌరవ వేతనమిస్తుంది. అయినా కూడా ప్రజలపై మూడో నమ్మకాలను కల్పిస్తున్నారు కావున ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్లు, ఒక జెసిబి పట్టివేత ఎస్సై విజయ్ కుమార్..





**మద్దూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలో జోరుగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుంది. ఇందిరమ్మ ఇండ్ల పేరు మీద ఇసుక అక్రమ రవాణా జోరుగా కొనసాగుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తు న్నారని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి అక్రమంగా నిడ్జింత వాగు నుండి ఇసుక తరలిస్తున్నారన్న పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. నిడ్జింత గ్రామ శివారులో అక్రమ ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను, ఒక జెసిబిని పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల యజమానుల వారి వివరాలు: 1) కావలి నరసింహులు %ం/శీ% కనకప్ప, డ్రైవర్, నిడ్జింత గ్రామం,2) కావాలి అంజిలప్ప %ం/శీ% బాలప్ప.డ్రైవర్, నిడ్జింత గ్రామం,3)బాల్ రెడ్డి %ం/శీ% కృష్ణారెడ్డి, డ్రైవర్,నిడ్జింత గ్రామం,4) కావలి శ్రీనివాస్ %ం/శీ% చిన్నయ్య, డ్రైవర్, నిడ్జింత గ్రామం. 5) కొట్టం మాధవరెడ్డి %ం/శీ% ఆశిరెడ్డి, నిడ్జింత గ్రామం, జెసిబి డ్రైవర్ మద్దూరు మండలనికి చెందిన వ్యక్తిగా గుర్తింపు,వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి పర్మిషన్ లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ ఐ హెచ్చరించారు.

### రెవెన్యూ సదస్సులో దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి - జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహ రెడ్డి



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతులు పెట్టుకున అర్జీలను సాధ్యమైనంత త్వరలో సమీక్షించి పరీక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన జడ్చర్ల తహసిల్దార్ కార్యాలయం సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో జడ్చర్ల మండలంలో దాదాపు 1051 మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నారని ఇప్పటికే దాదాపు 750 మందికి నోటీసులు కూడా జారీ చేయడం జరిగిందన్నారు. మండలంలో అనేక భూ సమస్యలు ఉన్నట్లు ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో పిర్యాదులు అందివాటిని పరిశీలిస్తామని అన్నారు. బురెడీపల్లి భూముల సమస్య వివరాలను స్థానిక తహసిల్దార్ నర్సింగ్ రావు నీ అడిగి తెలుసుకోవడంతో పాటు ఆయా భూములను పరిశీలించారు. జిల్లా అదనపు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి జడ్చర్ల మండలానికి రావడంతో తహసిల్దార్ కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి వివరాలు సేకరించారు.

## లైబ్రరీని సందర్శించిన ఎంపీడిఓ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని లైబ్రరీని శుక్రవారం ఎంపీడీవో జయరాం నాయక్ సందర్శించి, లైబ్రరీలోని పత్రికలను, స్టాక్ రిజిస్టర్లను, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నసీర్ అహ్మద్,ఏపీఓ జ్యోతి,అసిస్టెంట్ లైబ్రేరియన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు చేసుకోండి




**కోస్గి మేజర్ న్యూస్:** వట్టెము జవహర్ నవోదయ స్కూల్‌లో ప్రవేశాలకు మండలంలోని విద్యార్థిని,విద్యార్థులు దరకస్తూలు చేసుకోవాలని మండల వైద్యాధికారి శంకర్ నాయక్ తెలిపారు. శుక్రవారం జవహర్ నవోదయ స్కూల్ ఆర్గనైజర్ ప్రశాంత్ బన్దే మండల కార్యాలయంలో ప్రవేశ పరీక్షల కరపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29 వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ,ప్రవేశ పరీక్ష డిసెంబర్ 13 ఉంటుందని ఆయన తెలిపారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వ, మరియు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల విద్యార్థులలో 5వ తరగతి విద్యార్థులు ప్రవేశ పరీక్ష కొరకు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు.

## భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** కోయిల్‌సాగర్ ప్రాజెక్ట్,కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ భూ సేకరణ పనులపై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సమీక్షించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వి.సి.కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ కోయిల్‌సాగర్ ప్రాజెక్ట్ సంబంధించి రెవెన్యూ, ఇరిగేషన్ భూ సేకరణ సంబంధించి రికార్డులను వెరిఫై చేసి సమగ్రమైన నివేదికలతో వచ్చే సమావేశానికి హాజరుకావాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం భూసేకరణ ఎంతవరకు వచ్చిందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు కు కావలసిన స్థలాన్ని పెగ్ మార్కింగ్ చేస్తూ సబ్ డివిజన్ సర్వే సర్వేయర్ల ద్వారా త్వరితగతిన పూర్తి చేయాలని అందుకు మిడ్జిల్ తహ సిల్దార్ సహకరించాలని అన్నారు. ఈనెల 30వ తేదీలోపు నివేదికలను సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ఎ.నరసింహా రెడ్డి, ఆర్డీవో నవీన్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, సర్వే లాండ్ రికార్డు ఏ.డి.కిషన్ రావు, దేవరకద్ర, సి.సి.కుంట, కౌకుంట్ల, మిడ్జిల్ తహసిల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గోదాం నిర్మాణాలకు స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

### - పదివేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం



**గోపాలపేట మేజర్ న్యూస్:** ఎదుల మండల కేంద్రంలోని శివారులో నూతనంగా వ్యవసాయ గోదాములు నిర్మాణం చేపట్టేందుకు వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి శుక్రవారం స్థలాన్ని పరిశీలించారు దాదాపు పదివేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం ఎన్ని కార్యక్రమాలైనా చేపట్టేందుకు కృషి చేస్తుందని వివరించారు ప్రభుత్వం రైతుల పక్షపాతని తెలిపారు ఈ గోదాముల నిర్మాణంతో ఏదుల గోపాలపేట రేవల్లి మండలంలోని రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## నేడు తిమ్మప్ప స్వామి దేవాలయంలో అఖండ సప్తహ భజన

**మల్దకల్ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో శనివారం శ్రీశ్రీశ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో అఖండ సస్తాహ భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్వాల నియోజకవర్గం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై ఆయన చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తారని ఈ కార్యక్రమానికి భక్తులు, పూర్వవాసులు, గ్రామ పెద్దలు పత్రిక విలేకరులు హాజరై విజయవంతం చేయాలని పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు.

# అభివృద్ధి నిరోధకాలు బీఆర్ఎస్ నేతలు

- గతంలో పట్టించుకోలేదు ఇప్పుడు విమర్శలా
- నాకు పని చేయడమే తెలుసు విమర్శించడం రాదు
- 10 లక్షలతో డ్రైనేజీ పనులు ప్రారంభం
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అభివృద్ధి నిరోధకాలు బీఆర్ఎస్ నేతలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ 11వ వార్డులో 10 లక్షల రూపాయలతో డ్రైనేజీ పనులకు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధిని పట్టించుకోలేని ప్రతిపక్ష నాయకులు ఇప్పుడు విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు, పాత గోడలకు కొత్త సున్నాలు వేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం పాత గోడలు ఏడ కట్టింద్రో ప్రజలకు సమాధానం చెప్పాలని మండిపడ్డారు, గాలిలో పత్రాలు సృష్టించి హడావుడిగా ప్రోసిడింగులు చూపిస్తూ శంకుస్థాపనలు చేశారే తప్ప అభివృద్ధి ఎక్కడ చేయలేదని ఆరోపించారు, 18 నెలల కాలంలో దాదాపు 600 కోట్ల రూపాయలతో కల్వకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధిపనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంత వాసి అని కల్వకుర్తి ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు, అన్ని విధాలుగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, అది జీర్ణించుకోలేని ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేస్తూ పబ్బం గడుపుకుంటు న్నారన్నారు, ఇటీవల రాష్ట్ర మంత్రులచే 189 కోట్లతో రహదారులు, 45 కోట్ల 50 లక్షలతో 100 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు, పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఇవ్వలేని రేషన్ కార్డులు 18 నెలల్లోనే ప్రజలందరికీ రేషన్ కార్డులు అందించి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి చాటుకుందన్నారు, రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, నియోజవర్గంలో 3,500 మంది అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు విడతల వారీగా అందిస్తున్నామని సంతోషంగా ప్రజలు నిర్మించుకుంటు న్నారన్నారు, రైతుబంధు తో రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు, నాకు పని చేయడమే తప్ప విమర్శలు చేయడం రాదని ఎమ్మెల్యే చెప్పారు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ విడతల వారీగా అమలు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు, ప్రతిపక్ష నాయకులు అనవసరంగా విమర్శలు చేయడం మానుకోవాలని హితవ్ పలికారు, సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని ఎమ్మెల్యే చెప్పారు, ప్రతిపక్ష నాయకుల మాటలు ప్రజలు నమ్మొద్దని ఎమ్మెల్యే తెలిపారు, కల్వకుర్తి ప్రాంతాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో కమిషనర్ మహమ్మద్ షేక్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుడుముల చంద్రకాంత్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ%డ% విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, నాయకులు పుస్తకాల రాహుల్, పాండురంగారెడ్డి, సతీష్, పరశురాములు, బొమ్మ ఆంజనేయులు, జమ్మల శ్రీకాంత్, శ్రీకాంత్ నేత, శ్రీను, రామకృష్ణ, దామోదర్ గౌడ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, ఆరిఫ్, కాలనీ ప్రజలు తదితరులు ఉన్నారు.

## అంత గాప్ చుప్.. సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో ఉత్కంఠ

- ఏసీబీ అధికారుల తనికిల నేపథ్యంలో మూసుకున్న దుకాణాలు
- డాక్యుమెంట్ రైటర్ల తో పాటు సిబ్బంది ఫోన్లు తీసుకెళ్లిన అధికారులు
- ఏసీబీ అధికారుల ఆధీనంలో విలువైన డాక్యుమెంట్లు





**జడ్చర్ల అర్బన్ మేజర్‌న్యూస్:** జడ్చర్ల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గురువారం ఏసీబీ అధికారుల తనికిల నేపథ్యంలో శుక్రవారం కూడా కార్యాలయ ప్రాంగణం లో అంత నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. రెండవ రోజు కూడా డాక్యుమెంట్ రైటర్లు తమ దుకాణాలను తెరవక పోవడం గమనర్హం. కాగా గురువారం అర్ధరాత్రి వరకు జరిగిన ఏసీబీ తనిఖీల్లో కార్యాలయంలో చాలావరకు విలువైన డాక్యుమెంట్ల ను అధికారులు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇక అధికారుల తనికిల సమయంలో అక్కడే ఉన్న డాక్యుమెంట్ రైటర్ల మొబైల్ ఫోన్ లు తీసుకోవడంతో పాటు అధికారుల ఫోన్లను తీసుకెళ్లారు. అసలు ఏసీబీ అధికారుల తనికిల నేపథ్యం ఎందుకని ఎవరికి అర్థం కాక అందరూ తలలు పట్టుకుంటున్నారు. నాగరాజు పై ఆరా తీస్తున్న అధికారులు : జడ్చర్ల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అనధికారికంగా ఉంటున్న నాగరాజు అనే వ్యక్తి పై ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. కాగా డాక్యుమెంట్ రైటర్లు నాగరాజు అనే వ్యక్తి కి డబ్బులు ఎందుకు వేశారో అనే వ్యవహారం పై కూడా వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం.

## ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు కృష్ణమ్మ పరుగులు

- ఎగువ నుంచి ప్రాజెక్టుకు ఒక లక్ష 15 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం
- 18 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

**ధరూర్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు నీటి ప్రవాహం పెరుగుతూ వస్తుంది ఎగువన కురుస్తున్న వర్షాలకు కృష్ణమ్మ పరుగులు పెడుతూ ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఒక లక్ష 15 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9.657 ప్రస్తుత నీటిమట్టం 7.971టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. దిగువకు శ్రీశైలం ప్రాజెక్టుకు స్పిల్ వే గేట్ల 18 ద్వారా 71,604 దిగువకు విడుదల చేస్తున్నారు విద్యుత్ ఉత్పత్తి కోసం ఇలా30, 498 క్యూసెక్కుల నీటిని ఆవిరి రూపంలో 66 క్యూసెక్కుల నీటిని టెంపుల్ లిఫ్ట్ ద్వారా 750 క్యూసెక్కుల నీటిని బీమా లిఫ్ట్ వన్ ద్వారా 50 క్యూసెక్కుల నీటిని కోయిల్ సాగర్ గిఫ్ట్ ద్వారా 315 క్యూసెక్కుల నీటిని ఎడమ కాల్వ ద్వారా 1085 క్యూసెక్కుల నీటిని కుడి కాల్వ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని ఆర్డీఎస్ లింకు కెనాల్ ద్వారా 150 క్యూసెక్కుల నీటిని సమాంతర కాలువ ద్వారా 700 క్యూసెక్కుల నీటిని బీమా లిఫ్టు 2 ద్వారా 750 క్యూసెక్కుల నీటిని మొత్తం 1,06,213 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు

వనపర్తి జిల్లా :
పాన్‌గల్, పెబ్బేరు, ఖిల్లఘణపురం,
కొత్తకోట, వీపనగండ్ల, వనపర్తి క్రైమ్,
ఆత్మకూర్, ఏదుల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు
సంప్రదించాల్సిన నెంబరు
9948271112